నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శనివారం | 13 డిసెంబర్ 2025

పేజీలు 8





## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**- నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**-కార్యకర్తలతో చమర్తి సమీక్ష సమావేశం**

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వా హయాంలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ఇంటికి చేరేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయి టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తల సమీక్షా సమావేశం ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని,ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించాలని,ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,క్లస్టర్ ఇన్చార్జు,యూనిట్ ఇన్చార్జు,గ్రామ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా దర్బార్

### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

**మీ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో**

**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ లక్ష్యమనీ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయన హామీ ఇచ్చారు.అదేవిధంగా స్థానిక నాయకులు,అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని చమర్తి తెలియజేసారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## జిల్లా కేంద్రం కోసం నూతన జేఏసీ

**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్రం కోసం నూతన జేఏసీ ఏర్పడింది.రైల్వే కోడూరు లో విద్యా ఉమ్మడి కార్యాచరణ కమిటీ రూపుదిద్దుతుంది. అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్ గా రాజంపేట చేయాలని డిమాండ్ చేస్తూ సాయి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ని ప్రెసిడెంటుగా ఎన్నుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వం అన్నమయ్య జిల్లా విభజనను అశాస్త్రీయంగా చేసిందని దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గత కొన్ని నెలలుగా ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం లేనందున కోడూరు ఈ జేఏసీ ఏర్పాటుచేసి ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని తీర్మానించారు. ఈ కమిటీలో వైస్ ప్రెసిడెంట్ గా ఎస్ ఎన్ శ్రీనివాసులు, నర్సింహారెడ్డి, ఎంవి కుమార్, కె చెంగలరాజు,సి చెంగలరాజు, , ఎం తులసి. సెక్రటరీగా పి రాజశేఖర్, జాయింట్ సెక్రెటరీగా ఎం నరేష్ బాబు, ఎన్ సుదర్శన్ రెడ్డి, పి శ్రీ వర్ధన్ రెడ్డి, ఆర్ మల్లికార్జున్. ట్రెసరర్ ఈ గోపీనాథ్, యు శ్రీనివాసులు. మండల కన్వీనర్లుగా టీ ప్రదీప్, ఆర్ సుకుమార్, రెడ్డయ్య, ఎం యువరాజ్, ర్ రవిశంకర్, ఏ శ్రీనివాసులు కార్యవర్గానికి నాయకులుగా ఎంచుకున్నారు. రాజంపేట జిల్లా హెడ్ కోటర్ సాధన కోసం పెద్దలను, విద్యా సంఘాలను, విద్యార్థులను, ప్రజలను చైతన్య పరుస్తూ రాజంపేట ముద్దు రాయచోటి వద్దు రాయచోటి రాజంపేట ముద్దు రాయచోటి, గత ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల ప్రజలు రాయచోటి ప్రయాణించాలంటే ఘాటు మార్గంలో మూడు గంటలు పైగా సమయం వృధా అవుతుంది మరియు ఘాటు మార్గం కావడంతో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సాయంత్రానికి నిలిచిపోతుంది. రాజంపేట చూసుకుంటే నేషనల్ హైవే కావడంతో 24 గంటలు ప్రయాణ సౌకర్యం రోడ్ వే, రైల్వే వే, ఎయిర్ వె ఎటు చూసినా ప్రయాణ సౌలభ్యం కలదు. ఈ కమిటీ శనివారం మరోసారి భేటీ అయి పూర్తి కార్యాచరణ ప్రజలకు తెలియజేస్తారు.



## సంబేపల్లిలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు

**-పెద్ద బిడికిలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు**

**-రక్త నమూనాలు సేకరించిన రుయా ఆసుపత్రి ప్రొఫెసర్లు**

**సంబేపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దపెడికి గ్రామంలో స్క్రబ్ టైపస్ కేసు నమోదైనట్లు దేవపట్ల ఆరోగ్యశాఖ సిబ్బంది తెలిపారు. వైద్య సిబ్బంది వివరాల మేరకు పెద్ద బిడికికి చెందిన వెంకటరమణ నాయక్ కుమారుడు శశిధర నాయక్ గ్యారంపల్లి ఎస్టి హాస్టల్లో ఏడవ తరగతి చదువుతున్నట్టు తెలిపారు. మిగతా 2లో





## దివ్యాంగులు అన్ని రంగాల్లోనూ రాణిస్తారు

**నందలూరు మేజర్ న్యూస్:** దివ్యాంగులని చిన్న చూపు చూడకుండా వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లోనూ రాణిస్తారని నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ,నాగిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ లు తెలిపారు. శుక్రవారం నాగిరెడ్డి పల్లె ప్రాథమిక పాఠశాల ఆవరణంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి దివ్యాంగ పిల్లల్లోనూ ప్రత్యేక నైపుణ్యత దాగి ఉంటుందని దానిని తల్లిదండ్రులు గుర్తించి , ప్రోత్సహించి తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు, రవాణా బత్యం, స్టైఫండ్, ఎస్కార్ట్ అలవెన్స్, చిన్నపాటి శాస్త్ర చికిత్సలు లాంటి కార్యక్రమాలు చేపడుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృపానందం, జాతీయ వికలాంగ క్రికెటర్ శివకోటి, ఫిజియోథెరపిస్ట్ ఉమామహేశ్వరరావు , సహిత ఉపాధ్యాయులు రంగస్వామి, వసుంధర, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మోడల్ టెస్ట్ పేపర్స్ ద్వారా చదువుకోవాలి

**-యుటిఎఫ్ మండల అధ్యక్షుడు శంకర్**



**సుండుపల్లి మేజర్ న్యూస్:** పదవ తరగతి విద్యార్థులు మోడల్ టెస్ట్ పేపర్స్ ను సద్వినియోగం చేసుకొని బాగా చదవాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శంకర్ తెలిపారుగుంత రాచ పల్లి పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థులకు ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్స్ ను ఆయన ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అనంతరాజుపేట వైకోట క్రాస్ వద్ద లారీ బీభత్సం వాటర్ ప్లాంట్ ధ్వంసం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ వై కోట క్రాస్ వద్ద కడప టు తిరుపతి ప్రధాన రహదారిపై ఉన్న వాటర్ ప్లాంట్‌లోకి గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత ఒక లారీ దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో వాటర్ ప్లాంట్‌కు భారీగా ఆస్తినష్టం వాటిల్లింది. అయితే అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.అందరూ నిద్రావస్థలో ఉండటం వల్ల ఎవరికీ ప్రాణం నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.లారీ డ్రైవర్ నిద్రను కంట్రోల్ చేసుకోలేక రహదారి ప్రక్కన ఉన్న వాటర్ ప్లాంట్ లోకి దూరి నష్టాన్ని కలిగించాయి.ఆ సమయంలో అక్కడ ఎవరూ లేనందున ఊపిరి పీల్చుకున్నారు. అక్కడ రేకులు షెడ్, ఆటో ధ్వంసం అయింది. రాత్రుల్లో నడిపే డ్రైవర్లకు సంబంధించిన అధికారులు సూచనలు గట్టిగా ఇవ్వాలని స్థానికులు కోరారు.





## వైకాపా కార్యకర్తకు మాజీ ఎంపిపి ఖలీల్ పరామర్శ

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** మండలంలోని మొటుకు పంచాయతీ, చిన్నపల్లిలో నివాసముండే వైసిపీ కార్యకర్త హరినాథ్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం బి.కొత్తకోట మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ హరినాథ్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ వైసిపి నాయకులు, కార్యకర్తల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఎల్లప్పుడూ ముందు ఉంటారన్నారు.ఆయన స్ఫూర్తితో తాము సైతం నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.హరినాథ్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి,వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామసుబ్బా రెడ్డి,రాయల్ షలీమ్,గట్లమీద నాయుడు,పి.నరసింహారెడ్డి మరియు చిన్నపల్లి వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంబేపల్లిలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు



**(మొదటి పేజీ తరువాయి)** నవంబర్ 28వ తేదీన దగ్గు జలుబు జ్వరంతో ఇబ్బంది పడుతూ గ్యారంపల్లిలోనే చికిత్స పొందినట్లు తెలిపారు. జ్వరం తగ్గకపోవడంతో నవంబర్ 29 పెద్ద బిడికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. రాయచోటిలో చికిత్స చేయించినప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో డిసెంబర్ 9న తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు తిరుపతిలో చికిత్సచేసి వైద్య పరీక్షలు నిర్వహించగా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. దీంతో అప్రమత్తమైన తిరుపతి రుయా హాస్పిటల్స్ సిబ్బంది సమాచారాన్ని దేవపట్ల ఆరోగ్యశాఖ సిబ్బందికి తెలియజేసినట్లు తెలిపారు. శుక్రవారం కడప రిమ్స్ ఆస్పత్రికి చెందిన ఇరువురు ప్రొఫెసర్లు పెద్ద బిడికి గ్రామానికి వచ్చి గ్రామంలో పది రోజులుగా జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారి రక్త నమూనాలను సేకరించారు. వ్యాధి లక్షణాలను ప్రజలకు తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

### అప్రమత్తమైన దేవపట్ల పీహెచ్‌సి వైద్య సిబ్బంది

శెట్టిపల్లి పెద్ద బిడికిలో స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణ కావడంతో దేవపట్ల పీహెచ్సీ వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు రెండు రోజులుగా గ్రామంలోనే మకాం వేసి వైద్య పరీక్షలు నిర్వహించారు శుక్రవారం గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి నమూనాలు తీసుకొని పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

### ముందు చూపులేని వైద్య సిబ్బంది?

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై వైద్య సిబ్బందికి ముందుచూపు లేకపోవడంతోనే శెట్టిపల్లి కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది.పది రోజులుగా శశిధర్ నాయక్ జ్వరంతో బాధపడుతుంటే వైద్య సిబ్బందికి తెలియకపోవడం వారి పర్యవేక్షణ ఎలా ఉందో దీనిని బట్టి అర్థమవుతుంది. వైద్య సిబ్బంది ఇప్పుడు చూపిస్తున్న హడావిడి ముందుగానే ప్రజలను అప్రమత్తం చేసి ఉంటే ఇలాంటి వ్యాధులు సోకేవి కాదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా వైద్య సిబ్బంది స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి వ్యాధి లక్షణాలను తెలియజేసి ప్రజలను అప్రవృత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది .

### స్క్రబ్ టైఫస్ వ్యాధిపై మండల సమావేశంలో చర్చ

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై డిసెంబర్ 4న జరిగిన మండల సమావేశంలో మండల అధ్యక్షురాలు ఆవుల నాగశ్రీలక్ష్మి మండలంలో ఎక్కడైనా స్క్రబ్ టైఫస్ వ్యాధి ఉన్నదా అని ఈ వ్యాధిపై ప్రజలను అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలో ఇప్పటివరకు అలాంటి కేసులు ఎక్కడా నమోదు కానట్లు వైద్య సిబ్బంది తెలియజేశారు. ప్రజలకు ఈ వ్యాధిపై అవగాహన కల్పించి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందికి సూచించిన విషయం విధితమే.

## జాతీయస్థాయి పోటీలకు మడితాడు హైస్కూల్ విద్యార్థి

**సుండుపల్లె మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల మడితాడు విద్యార్థి షేక్ ఇషాన్ కు బేస్బాల్ అండర్-14 రాష్ట్ర జట్టులో చోటు దొరికింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబీదుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్జీఎఫ్ఐ జాతీయ స్థాయిలో నిర్వహించే బేస్ బాల్ క్రీడలకు మడితాడు జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి షేక్ ఇషాన్ జనవరి 2 నుంచి 6 వరకు ఢిల్లీ, లో జరిగే ఎస్.జి ఎఫ్ ఐ జాతీయ స్థాయి బేస్ బాల్, పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ క్రీడా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అబీదులా ఎస్టీయు నాయకులు ఆరిఫుల్లా ఉపాధ్యాయులు విద్యార్థి ఇషాన్ మరియు పిడి శివాజీ నాయక్‌లకు శాలువ మెమోంటో సత్కరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

**(మొదటి పేజీ తరువాయి)**చమర్తి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,విజన్ - 2047 సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి తీర్థం పుచ్చుకున్న పీట్ల అంజలి




**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఇంచార్జ్ పీట్ల అంజలి విశ్వనాథ్ ఆ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. పీట్ల అంజలి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసి గణనీయమైన అణగారిన వర్గాల ఓట్లు సాధించి తదుపరి అణగారిన వర్గాల ప్రజల సమస్యల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తూ వచ్చింది. అంజలి చేస్తున్న ప్రజా పోరాటానికి జై భారత్ పార్టీ నుండి సహకారం లేకపోవడంతో పార్టీ విడాలని నిర్ణయించుకుంది. ఆమె చేసిన ప్రజా పోరాటాలను గమనించిన బిజెపి నాయకులు పీట్ల అంజలిని పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం రాజంపేట బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ అంజలికి బిజెపి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం తో పాటు దేశంలో బిజెపి సారధ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబులు డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని వారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల్లో వస్తున్న స్పందన చూసి బిజెపి లోకి చేరినట్లు చెప్పారు. ఈనెల 14వ తేదీ మదనపల్లిలో జరిగే వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తంబళ్లపల్లె నుండి భారీ ఎత్తున కార్యకర్తలను తరలించి అధినాయకుల ఆశీర్వాదాలు తీసుకుంటారన్నారు. ఆమె వెంట తంబళ్లపల్లె నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు పట్టణంలో నేడు రెండవ శనివారం మెయింటెనెన్స్ విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల మధ్య విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందనీ కావున ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా ఏఈ శేష కుమార్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

## విశ్వం కళాశాలలో ముగిసిన సైబర్ సెక్యూరిటీ స్కిల్ బిల్డ్ వర్క్‌షాప్

కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు సేవరీ మైండ్స్ సహకారంతో 5-డేస్ సైబర్ సెక్యూరిటీ స్కిల్ బిల్డింగ్ వర్క్‌షాప్ శుక్రవారం విజయవంతంగా ముగిసింది.ఇందులో భాగంగా సైబర్ సెక్యూరిటీ,సియస్టి,ఏఐ అండ్ డియస్ రెండవ సంవత్సరం విద్యార్థులు మరియు సి.ఎస్.సి మూడవ సంవత్సరం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వర్క్‌షాప్‌లో సైబర్ సెక్యూరిటీ మౌళికాలు,ఎథికల్ హాకింగ్ టూల్స్ ప్రదర్శనలు,బాష్ స్క్రిప్టింగ్,రియల్-టైమ్ ల్యాబ్ సెషన్లు మరియు ప్రాజెక్ట్ ఆధారిత శిక్షణ అందించబడింది.ఈ సెషన్లను సేవరీ మైండ్స్ సీఈఓ అమిత్ కుమార్ నిర్వహించారు.ఈ కార్యక్రమం చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి,డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ అంజన్ కుమార్,అలాగే సిఎస్సి ఏఐ అండ్ డీఎస్ సైబర్ సెక్యూరిటీ,సిఎస్టి విభాగాధిపతుల మార్గదర్శకత్వంలో జరిగింది.ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు ప్రాక్టికల్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు,థ్రెట్ అనాలిసిస్ అవగాహన మరియు పరిశ్రమకు అవసరమైన ప్రాజెక్ట్ పనుల్లో అనుభవాన్ని పొందారు.ఇంటర్న్‌షిప్‌లు,ప్లేస్‌మెంట్లు మరియు భవిష్యత్ సర్టిఫికేషన్లకు వీరి సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఫలితంగా నిలిచింది.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించుకునే%శీ%దుకు ఉపయోగించుకోవాలని,వీటి ద్వారా మంచి సాధన చేస్తే,భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు సాధించుటకు తోడ్పడతాయని విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలియజేశారు.







## ఇంజనీరింగ్ కళాశాలలో జెనరేటివ్‌పై ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు చిత్తూరు రోడ్డు మార్గంలోని యంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాల లో జెనరేటివ్ ఏఐ పై ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మన్ ఎంపీ అవినాష్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వెబ్ వైడ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులైన సాయి లక్ష్మణ్, రాజేష్ మరియు బాలాజీ ల అధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సాయి లక్ష్మణ్ మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీతో ప్రపంచంలో వచ్చిన మార్పులు మరియు రాబోయే రోజుల్లో జరగబోయే పరిణామాల గురించి సోదాహరణంగా చర్చించారు. రాజేష్ మాట్లాడుతూ జెనరేటివ్ ఏఐ యొక్క ప్రాముఖ్యత ను సోదాహరణంగా వివరించారు. బాలాజీ మాట్లాడుతూ జెనరేటివ్ ఏఐ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి యన్ నరసింహ రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ కొత్త టెక్నాలజీ లు నేర్చుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగ అధిపతులు, అధ్యాపక మరియు ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవినేని లక్ష్మమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం మడితాడు గ్రామపంచాయతీ కేకల దొడ్డిపల్లె (బోడెప్ప గారి పల్లి )నందు శుక్రవారం ( దేవినేని నాగ మల్లయ్య నాయుడు తల్లి దేవినేని లక్ష్మమ్మ పార్థివ దేహానికి టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు(గుట్ట బాబు) నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మల్లయ్య నాయుడు, రవిరాజు, రెడ్డి చైతన్య, వినోద్ నాయుడు, రాజా నాయుడు, గురిగింజ కుంట మల్లయ్య నాయుడు,గణేష్ నాయుడు, రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు వెల్లువెత్తాయి. కలికిరి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధిపై వివరిస్తూ వచ్చారు. అనంతరం ఆర్ అండ్ బి అధికారుల వంతు రాగానే ప్రజా ప్రతినిధులు అధికారులు మూకుమ్మడిగా ధ్వజమెత్తారు. కలికిరి మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఎక్కడ చూసినా రోడ్లు గుంతల మయమయ్యాయని ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోలేదని ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. ముఖ్యంగా కలికిరి పట్టణం క్రాస్ రోడ్ కలకడ రోడ్ లో దాదాపు మూడు నెలల నుండి కుంట నీరు రోడ్డుపై గుండా వెళుండడంతో రోడ్డు అంతా పాచిపెట్టి జారిపడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈఓ అశోక్ తో పాటు ప్రజాప్రతినిధులు లేవనెత్తారు. దీనిపై స్వయంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కలికిరిలో అధికారుల సమీక్ష సమావేశంలో ఈ సమస్య పైన ఆర్ అండ్ బి అధికారులకు తెలియజేసి పర్మిషన్ ఇవ్వాలని పంచాయతీ అధికారులు కల్వర్టు పనులు చేపడతారని తెలియజేశారు. ఎమ్మెల్యే చెప్పి 2నెలలు కావస్తున్నా వర్క్ పర్మిషన్ లెటర్ ను ఆర్ అండ్ బి అధికారులు ఇవ్వకపోవడం పై కలికిరి గ్రామ పంచాయతీ ఈ ఓ జి.అశోక్ తో పాటు ప్రజా ప్రతినిధులు సమస్య తీవ్రతను సమావేశంలో లేవనెత్తి మండిపడ్డారు. దీనిపై మరో మారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు మండల మీట్ కు రాకుండా ఆఫీసు సిబ్బందిని మండల మీట్ కు పంపడం పై నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఎక్సైజ్ అధికారులు మండల మీట్ కు రాకపోవడంతో నోటీసులు జారీ చేస్తామని ఎంపిడిఓ భానుమూర్తి రావు తెలిపారు. మరికుంట పల్లి గ్రామంలో రీసర్వే సరిగా జరగలేదని, గ్రామంలో భూ యాజమాన్యానికి నోటీసులు ఇవ్వకుండా, వాట్సాప్ గ్రూపుల్లో నోటీసులు పెట్టి రీ సర్వే చేస్తున్నారని,ఇలా అయితే రైతులకు ఎలా తెలుస్తుందని సర్పంచ్ రెడ్డి రామ్ తెలిపారు. గతంలో జరిగిన రీ సర్వే లో చాలా పొరపాట్లు జరిగాయని ఆ విధంగా జరగకూడదని సదుద్దేశంతో రీ సర్వే సర్వే చేస్తే రైతులు ఇబ్బందులు పట్టించుకోకుండా సమస్యలు అడక్కుండా డాక్యుమెంట్లు కూడా పరిశీలించకుండా విచారణ చేపడుతున్నారని ఈ విధంగా రిసర్వే నిర్వహిస్తే రైతుల పొరపాట్లు ఎక్కడ సర్దుబాటు అవుతాయని ఎంపీటీసీ సర్పంచ్ పలువురు ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. మండలంలోని గ్రామ సర్వేలు అందరూ కూడా రి సర్వే పేరుతో మిగిలిన గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పూర్తిగా విస్మరించారని ఎఫ్ లైన్కు కట్టినా కూడా రైతులకు అనుకూలించి సమస్యలు పరిష్కరించలేదని సమావేశంలో ధ్వజమెత్తారు. దీని పై డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామంలో భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ తెలియజేసి రీసర్వే చేయాలని తెలిపారు. ఎవరికైనా భూ సమస్య వుంటే తమ దృష్టికి తీసుకు వస్తే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ డిఎం తో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ స్కూలు విద్యార్థులకు ఉదయం 8 గంటలకు కలకడ నుంచి ఒక బస్సు సోమల నుంచి ఒక బస్సును ఏర్పాటు చేయాలని మహిళలకు ఉచితంగా ప్రయాణం వచ్చినప్పటి నుంచి విద్యార్థుల సమస్యలు ఎక్కువయ్యాయని పై విషయాన్ని పరిగణలోకి తీసుకొని స్టూడెంట్స్ కు సపరేట్ బస్సు ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. ఉపాధి హామీలో జరుగుతున్నటువంటి పనులకు గత కొంతకాలంగా బిల్లులు మంజూరు కాలేదని ప్రజాప్రతినిధులు లేవనెత్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ మహమ్మద్ రియాజుద్దీన్,ఆర్ డబ్ల్యుయస్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు, హౌసింగ్ డిఇ రమణయ్య,ట్రాన్స్ కో ఏఈ ముజిబుర్ రెహమాన్, ఏపియం దేవసేన, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సర్తాజ్, ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సన్మార్గంలో నడిచి ఉన్నత స్థితికి ఎదగాలి

■ మిట్స్ యూనివర్సిటీ ప్రో - ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ సూచన ■ ఘనంగా సీ.ఎస్.ఈ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మాస్టర్స్ ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం వారు శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమాన్ని యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మరియు విభాగాధిపతి డాక్టర్ ఎన్.నవీన్ కుమార్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి,విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ మాట్లాడుతూ మిట్స్ కళాశాల స్థాయి నుండి నేడు యూనివర్సిటీ స్థాయికి చేరుకోవడం వెనుక తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు.విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని మరియు తల్లిదండ్రుల తపనను అర్థం చేసుకుని,మంచి స్థాయికి రావడానికి ప్రయత్నం చేయాలని,అందుకు కావాల్సిన సహాయ, సహకారాలు యూనివర్సిటీ యాజమాన్యం అందిస్తుందని తెలిపారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారా ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలలో ఉద్యోగా వకాశాల కోసం యూనివర్సిటీ అధ్యాపకులు నిరంతరం నూతన కోర్సులు నేర్పించి వారి ఉన్నతికి దోహదపడుతున్నారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల భాధ్యత వహిస్తూ,క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు అవుతున్నారా లేదా అనే విషయాలను తరచూ కళాశాలకు రావడం ద్వారా తెలుసుకోవచ్చు నన్నారు.విద్యార్థులు నూతన టెక్నాలజీలపై అవగాహన పెంచుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎన్.నవీన్ కుమార్,అధ్యాపకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రామాపురం, మేజంన్యూస్** : విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడేలా చర్యలు తీసుకోవాలని... రామాపురం మండలంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ఆకస్మిక తనిఖీ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.... విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులు తరగతి గదులలో ఉపాధ్యా యులు పాఠాలు చెబుతున్నప్పుడు రాసుకున్న నోటు పుస్తకాలను తనిఖీ చేశారు. విద్యార్థులు రాసుకుంటున్న నోటు పుస్తకాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సరిగా రాసుకుంటున్నారా లేదా అనే అంశంపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న నీటి వసతి, పాఠశాలలో పారిశుధ్యం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తగు సూచనలు చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తుండగా స్వయంగా తనిఖీ చేశారు.



# తిరుపతిలో వైకాపా యువజన విభాగం ఆత్మీయ సమావేశం

■ హాజరైన రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా ■ మదనపల్లె నుండి పాల్గొన్న స్టేట్ జాయింట్ సెక్రెటరీ షేక్ ఇర్ఫాన్





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తిరుపతి పట్టణంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాయలసీమ జిల్లాల ఆత్మీయ సమావేశం శుక్రవా రం అధ్యక్షుడు భూమన అభినయ రెడ్డి అధ్యక్షతననిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె నుండి యువజన విభాగం స్టేట్ సెక్రెటరీ షేక్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇర్ఫాన్ మాట్లాడుతూ వైకాపా యువజన విభాగం బలోపే తమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా అమూల్యమైన సూచనలు,సలహాలు ఇచ్చారన్నారు. వైఎస్ఆర్సిపిలో యువజన విభాగం అది ప్రధాన మైందని,ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించార న్నారు. మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో తాము చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను ఆయనకు వివరించగా ప్రత్యేకంగాప్రశంసిం చారన్నారు.అందరూ సమిష్టిగా ముందుకు సాగి,త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికలు,2029 శాసనసభ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారన్నారు.2029లో మదనపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిని గెలిపించుకుని పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామని చెప్పినట్లు ఇర్ఫాన్ వెల్లడించారు.

# రాజంపేట జిల్లా సాధన కొరకు కార్మికులు హమాలి నిరసన

**రాజంపేట, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలంటూ భవన నిర్మాణ కార్మికులు హమాలి సెంటర్ లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు . అనంతరంభవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ వేలాది మందికి ఉపాధి చూపిస్తున్న రాజంపేట ప్రాంతము కు ప్రభుత్వం జిల్లా కేంద్రం చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఇంకా పెద్ద ఎత్తున కార్మిక సోదరులు జిల్లాకేంద్రం ఉద్యమాన్ని జెఎసి ఇచ్చే పిలుపుమేరకు ఉధృతం చేసి రాజంపేటను జిల్లా కేంద్రం సాధించుకుంటామని తెలియజేయడంజరిగింది.పట్టణంలోనిహమాలిసెంటర్‌వద్ద జేఏసీ ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలోరాజంపేటజిల్లా కేంద్రం సాధన సమితి(జేఏసీ) సభ్యులు అబ్బూరి, ప్రభాకర్ నాయుడు,పూల భాస్కర్, మండెం,అబూబకర్, సుధాకర్ బాబు,రాజశేఖర్‌నాయక్ఇదిమడకలకుమార్,సికిందర్,స్థానికులు పాల్గొన్నారు.




# విశ్వంలో గ్లోబల్ క్రాస్ కమ్యూనికేషనుపై అవగాహన సదస్సు

– ఆకట్టుకున్న జాతీయస్థాయి అతిథి ఉపన్యాసం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు ఏఐ ఏజ్ క్రాస్ కమ్యూనికేషన్ గ్లోబల్లి అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా అసోసియేట్ ప్రొఫెసర్,రేవా యూనివర్సిటీ,బెంగళూరు డాక్టర్ అభిసారిక ప్రజాపతి ఏఐ నిపుణులు పాల్గొని ఈ కార్యక్రమ నందు కీలక సూచనలు అందించారు. వక్త మాటాడుతూఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో ప్రపం చవ్యాప్తంగా భాషా అవరోధాలు తొలగిపోతు న్నాయని,ఏఐ ఆధారిత ట్రాన్స్లేషన్ సిస్టం,చాట్ బాక్స్ లు, వర్చువల్ అసిస్టెంట్లు ప్రపంచాన్ని ఒకే కమ్యూనికేషన్ ఫ్లాట్ ఫాంపైకి తీసుకువస్తున్నాయని వివరించారు.విద్యార్థులు ఈ మారుతున్న సాంకేతిక పరిసరాలను అర్థం చేసుకోవడం గ్లోబల్ కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం భవిష్యత్తులో అత్యంత కీలకమని చెప్పారు.ఈ ప్రస్తుతం టెక్నాలజీలో ఏఐ యొక్క ప్రాముఖ్యత ఎమోషనల్, కల్చర్,సైకాలజీ,సాఫ్ట్వేర్ మెథడాలజీ గురించి చాలా వివరాలు విద్యార్థులకు వివరిం చారు. విద్యార్థులుఇలాంటినూతనసాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహనపెంచుకోవాలనిసూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెషనల్స్ ఇమెయిల్స్ తయారు చేసి పంపడంలో ఏఐ చాలా కీలక అంశంగా వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ అభిసారిక ప్రజాపతి ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్.గౌస్ బాషా,డీన్స్ విభాగాధిపతులు,అధ్యాపకులు మరియు బి.టెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రతిభకు పట్టాభిషేకం - సాధనా స్కూల్ కరెస్పాండెంట్ వినుత రెడ్డికి అరుదైన గౌరవం

**పీలేరు మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, సమాజాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం శ్రమిస్తున్న సాధనా పాఠశాల కరెస్పాండెంట్ గుండ్రే వినుత రెడ్డి మరో అరుదైన గుర్తింపును అందుకున్నారు. హైదరాబాదు హైటెక్ సిటీలో ఎస్.డి ప్రోమో ఆధ్వర్యంలో ఈ.టి టెక్ సంస్థ ప్రోమో ప్రతినిధుల చేతుల మీదుగా ఆమెకు ప్రతిభ అవార్డు మరియు ప్రశంసా పత్రం ప్రదానం చేయడం జరిగింది.ఈ అవార్డుల ప్రధానోత్సవం విశిష్టమైన వాతావరణంలో జరగగా, వివిధ రంగాలకు చెందిన అతిథులు, ప్రముఖులు హాజరై వినుత రెడ్డి సేవలను ప్రశంసించారు. తమ విద్యా సేవల ద్వారా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాక తల్లిదండ్రుల జీవితాల్లో వెలుగు నింపిన విద్యావేత్తగా ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా వినుత రెడ్డి మాట్లాడుతూ“గత 23 సంవత్సరాలుగా సాధనా పాఠశాల, కార్పొరేట్ విద్యాసంస్థల సరసన నిలుస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తోంది.ఈ విద్యాసంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మా స్కూల్ తరపున 15 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించడం విశేషం. మండలంలోనే మా పాఠశాల అగ్రగామిగా నిల వడం గర్వకారణం” అని పేర్కొన్నారు.అంతేకాక, రెండు ప్రతిభావార్డులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పాఠశాలకి ప్రధానం చేయడం, అలాగే తమ విద్యార్థులు జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో సేవలు అందించడం నిజంగా తమ సంస్థ ప్రతిభకు పట్టాభిషేకమేనని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. సమాజ సేవకు, విద్యారంగ అభివృద్ధికి అంకితం చేసిన జీవితం గుండ్రే వినుత రెడ్డి సేవలకు ఈ అవార్డు మరొక ప్రతిష్ఠాత్మక మైలురాయిగా నిలిచింది.



సూర్య
www.suryaa.com



# అట్టహాసంగా లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రారంభం

■ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా ■ సాదర స్వాగతం పలికిన నిర్వహకులు మురళి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆత్మరక్షణ విద్యకు లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చక్కని వేదికని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని కదిరి రోడ్డు,ఎల్.ఐ.సీ బిల్డింగ్ ఎదురుగా లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీని ఎమ్మెల్యే అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు బాస్ వ్యవస్థాపకులు పీటిఎంశివప్రసాద్,చైతన్యసర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఏ.కవితా రాణి,జీవిఎస్ బాబు,శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి,తెలుగుదేశం నాయకులు ఎస్ఎ మస్తాన్,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు,బాలమలి శేఖర్,రెడ్డి రాయల్,చల్లా చలపతి,రాజేష్,గోపాల్,సాయి తదితరులు హాజరయ్యారు.ముందుగా అతిథులకు అకాడమీ నిర్వాహకులు మురళి అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మరక్షణ విద్య ఎంతో ముఖ్యమన్నారు. డాక్టర్ స్వర్గీయ ఏ.ఆర్ సురేష్ కరాటేలో మదనపల్లికి జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారన్నారు.ప్రస్తుతం మార్షల్ ఆర్ట్స్ నందు మురళి విద్యార్థులకు చక్కని శిక్షణ అందిస్తున్నారన్నారు. విద్యార్థిని,విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యం పొంది విపత్కర పరిస్థితులలో తమను తాము రక్షించుకోవాలని సూచించారు. అనంతరం అకాడమీ నిర్వాహకులు మురళి మాట్లాడుతూ మదనపల్లి జిల్లా ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రజానాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.ఆయన మదనపల్లి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా



నిలిచిపోతారని కొనియాడారు.మార్షల్ ఆర్ట్స్ నందు తమ అకాడమీలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు.వివిధ కటా విభాగాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని,ఇప్పటికే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు సత్తా చాటారని ఎమ్మెల్యేకు వివరించారు.మరింత ప్రోత్సాహం అందిస్తే మార్షల్ ఆర్ట్స్ నందు మదనపల్లి జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటుతామన్నారు.ఇందుకు ఎమ్మెల్యే సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.తమ ఆహ్వానం మేరకు లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే,టిడిపి నాయకులకు మురళి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

– హాజరైన ప్రిన్సిపాల్ బాలకృష్ణ మూర్తి,టిడిపి నేత జంగాల వెంకటరమణ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరం అంకిశెట్టి పల్లెలో ఘనంగా ముగిసింది.చివరి రోజైన శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమాలు జరిగాయి.ఉదయం 10 గంటలకు అంకిశెట్టి పల్లిలోని పురవీధులలో ర్యాలీని నిర్వహించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చీపుర్లు చేతబట్టి వీధులన్నింటిని శుభ్రపరిచారు,వాలంటీర్లు పరిశుభ్రతపైన స్లొగన్స్ ఇస్తూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశం భవిష్యత్తు అని దేశ భవిష్యత్తు కళాశాలలోనే నిర్ణయించబడుతుందని, యువతే దేశానికి భవిత, నేటి యువత సత్ప్రవర్తన కలిగి ఉండి దేశ సేవకై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నట్లుగా విద్యార్థులు యువత కలలు కనండి,ఆ కలలను సాకారం చేసుకొనుటకు అనునిత్యం ప్రయత్నించాలన్నారు.ముఖ్యంగా మహిళలు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నారని మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని,నేటి ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాలలో అగ్రపీఠాన్ని వేస్తున్నాయని తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి అంకిశెట్టిపల్లి గ్రామపంచాయతీ ఇంచార్జ్ జంగాల వెంకటరమణ ప్రసంగిస్తూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు మాగ్రామానికి వచ్చి మా గ్రామ ప్రజలతో మమేకమై ఈ వారం రోజులు ఎన్నో విషయాలను తెలియచేసి గ్రామప్రజలకు వివిధ వ్యాధుల గురించి అవగాహన కల్పించినందుకు వారికి,వారి అధ్యాపక బృందానికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.నేటి విద్యార్థులు భవి ష్యత్తులో కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశానికి దేశప్రజలకు ఎన్నో సేవలు అందించాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.ఈకార్యక్రమంలో అంకిశెట్టిపల్లి గ్రామకార్యదర్శి రవి, పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఈ వారంరోజులుమా గ్రామంలో చురుగ్గా పాల్గొన్నారు మా గ్రామ ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి మా గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత గురించి తెలియజేసే గ్రామంలో 100కు పైగా మొక్కలను నాటి పచ్చదనం యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించారు వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఎంఈఓప్రభాకర్ రెడ్డి,ప్రభుత్వ బాలికలజూనియర్‌కళాశాలఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు శివ పార్వతి దేవి పాల్గొని వాలంటీర్లకు హితబోధ చేస్తూ విద్యార్థులు ఎల్లప్పుడూ పుస్తకాలను చదివితే సరిపోదని,ఇలా ప్రజలు లేకి వచ్చి సమాజంలోని వివిధ విషయాలను కూడా చదవాలని నేటి సమాజ స్థితిగతులను విద్యార్థులు తెలుసుకొని మెలగాలని మెరుగైన సమాజం కోసం కృషి చేయాలనివివరించారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్–ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో అధ్యా పకులు మురళీధర్ రెడ్డి,బాలరాజు, శ్రీనివాసులు గ్రామంలోని ప్రముఖులు పాల్గొని మానవహారాన్ని ఏర్పాటు చేసి ప్రజలకి చైతన్యాన్ని తీసుకువచ్చారు.చివరిగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వ్యాయామ అధ్యాపకులు మురళీధర్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే కబడ్డీ,కోకో వంటి ఆటలు పోటీలు నిర్వహించారు.




# విశ్వం సిబిఎస్ఈ పాఠశాల విద్యార్థులచే జాగృతి కార్యక్రమం

■ వెలుగు సంస్థకు మంచాలు,పరుపులు వితరణ ■ ప్రత్యేకంగా అభినందించిన చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** విశ్వం సి.బి.ఎస్.ఈ పాఠశాల విద్యార్థులు వెలుగు ప్రత్యేక పాఠశాల,వృద్ధాశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు.ఇందులో భాగంగా దివ్యాంగులు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు.విశ్వం సి.బి.ఎస్.ఈ పాఠశాలలో 11వ తరగతి విద్యార్థులు ఇటీవల వెలుగు అనాథాశ్రమాన్ని వృద్ధాశ్రమాన్ని సందర్శించి పిల్లలు మరియు పెద్దలతో సమయం గడిపి వారి జీవితాల్లో కొంత ఆనందాన్ని కలిగించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి రోజంతా వారితో పరస్పర చర్యలో పాల్గొన్నారు.విద్యార్థులు మంచాలు, పరుపులు మరియు ఆహారం వంటి ముఖ్యమైన వస్తువులను కూడా విరాళంగా అందజేశారు.వీటిని అనాథాశ్రమ అధికారులు దయతో స్వీకరించారు. విద్యార్థులలో సానుభూతి మరియు సామాజిక బాధ్యతను పెం పొందించే లక్ష్యంతో పాఠశాల యొక్క సామాజిక స్పృహ కార్యక్రమంలో ఈ సందర్శన ఒక భాగం. నిరాశ్రయులైన పిల్లలతో సంభాషించడం వల్ల విద్యార్థులకు దయ మరియు కరుణ విలువను అర్థం చేసుకోవడానికి మరియు అభినందించడానికి సహాయపడుతుంది.వెలుగు సంస్థ చైర్మన్ ఉదయ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనా కుమారి అక్కడి విద్యా సదుపాయాల గురించి వివరంగా తెలియజేశారు. సమాజానికి సేవ చేయడం ఇతరుల సంక్షేమానికి తోడ్పడటం వంటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులు నేర్చుకుంటారు. ఇటువంటి అనుభవాలు వారి విలువలను రూపొందిస్తాయి,వారు మరింత సానుభూతి, శ్రద్ధగలబాధ్యతాయుతమైన వ్యక్తులుగా మారడానికి సహాయ పడతాయి. అనాథాశ్రమ పిల్లలు వృద్ధాశ్రమ వృద్ధులతో సంభా షణలు అర్థవంతమైన స్నేహాలకు ఇతరులను లోతుగా అర్థం చేసు కోవడానికి దారితీస్తాయి.విశ్వం స్కూల్ విద్యార్థులుసందర్శన తర్వాత వారి తల్లిదండ్రులను చక్కగా చూసుకుంటూ ఇలాంటి పరిస్థితి రానివ్వకుండా చూసుకుంటామని తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియ, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఏ.కాశయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ నేపథ్యాల నుండి వచ్చిన వ్యక్తులతో అలవాటు పడటం,సంభాషణ చేయడం లాంటివి నేర్చుకుంటాం"న్నారు.మొత్తంమీద,అనాథాశ్రమాన్ని సందర్శించడం అనేది పాఠశాల పిల్లలు కరుణ, బాధ్యతాయుతమైన మరియు అభివృద్ధి చెందిన వ్యక్తులుగా అభివృద్ధి చెందడానికి సహాయపడే పరివర్తన కలిగించే అనుభవమని చైర్మన్ ఎం. ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఇందులో భాగంగా వెలుగు సెక్రెటరీ విశ్వం పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బందిని వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు.




# రవాణా శాఖ మాత్యులు రాంప్రసాద్ రెడ్డి సతీమణి, టి.జి.వెంకటేసు సతీమణిలకు ఘన స్వాగతం

ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట రామాలయంకు విచ్చేసిన మంత్రులు సతీమణి లకు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పలికారు వారికి అన్ని సౌకర్యాలు దగ్గర నుంచి పండితులు తో రాములవారి దర్శనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి. టిడిపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు. టిడిపి సీనియర్ నాయకుడు సా లా బాద్ బుజ్జి. మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష. చింత రాజు పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డే వెంకటరమణ పాల్గొన్నారు. పాల్గొన్న కార్యకర్తలుకు పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# విజయవంతంగా ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమం

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రజలకు వైద్యం అందించాలని సంకల్పంతో రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు లు ఆధ్వర్యంలో శ్రీ రమా దేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మండలం నలుమూలల ప్రజలు తరలివచ్చారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో 438 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 13 మందిని ఆర్తో, న్యూరాలజీ, ముందుల నిమిత్తం తిరుపతి శ్రీ రమా దేవి మల్టీస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తీసుకుని వెళ్లారు. తిరుపతికి తీసుకున్నాను నేను వారికి ఉచితంగా వైద్యం అందించనున్నారు. ఆర్థోపెటిక్ డాక్టర్ వెంకటరమణ, న్యూరాలజీ డాక్టర్ వెంకటేష్, జనరల్ చార్సర్ చికిత్స నిపుణులు రమణా రమణ లు వచ్చిన పేషెంట్లకు వైద్య పరీక్షల నిర్వహించి కొంతమంది పేషంట్లను చికిత్స నిమిత్తం తిరుపతి హాస్పిటల్ తరలించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని విజయవంతంగా చేయడానికి సహకరించిన మండల ప్రజలకు, మండల టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారుఅలాగేమండల ప్రజల ఆరోగ్య నిమిత్తం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయడంజరిగిందనిభవిష్యత్తులో కూడా మండల ప్రజలు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మరిన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందని మండల అభివృద్ధి ఎంత ముఖ్యమో మండల ప్రజల ఆరోగ్యం అంటే ముఖ్యంగా అని మండలప్రజలుఆరోగ్యంగాఉండాలనేదేనాయొక్కఅభిలాషని తెలిపారు. అనంతరం వచ్చిన ప్రజలకు టిడిపి నాయకులకు చప్పిడి సోదరుల ఆధ్వర్యంలో అన్నదానవితరణకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు అబ్జర్వర్‌గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు, ప్రధాన కార్యదర్శి యూసుఫ్ భాష,దొరస్వామినాయుడు,బుషితదితరనాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
13 డిసెంబర్ 2025

## మస్జిద్-ఎ- ఫాతిమాలో ప్రత్యేక ప్రార్థనలు

– పాల్గొన్న వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్




**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** ముస్లింలకు శుక్రవారం (జుమా) పవిత్రమైన రోజు,మధ్యాహ్నం మసీదులలో ప్రత్యేక సామూహిక ప్రార్థన (జుమా నమాజ్) చేయడం ఆనవాయితీగా వస్తోందని వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ పేర్కొన్నారు.మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గం,నిమ్మనపల్లె మండలం రాచవేటివారిపల్లె పంచాయతీ,ఎగువ మాచిరెడ్డిగారిపల్లె మస్జిద్-ఎ-ఫాతిమాలో శుక్రవారం నిస్సార్ అహ్మద్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ముస్లిం మత పెద్దలు,వైసిపి నాయకులు నిసార్ అహ్మదుకు స్వాగతం పలికారు.అనంతరం ముస్లింలతో కలిసి మత ప్రార్థనలలో పాల్గొన్నారు.ప్రార్థనల అనంతరం స్థానికులతో మాట్లాడారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పండగ ఉంటారన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలపై వైసిపి పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి బాషా,ఖాసిం సాబ్,బాషా సాబ్,చైన ఖాన్,రెడ్డి ఖాన్, మురాషా, సయ్యద్ వల్లి,ప్యారు సాబ్,నూర్ మొహిద్దీన్ ఖాన్,ఎన్.నవాజ్ అలీ ఖాన్, సమద్,షానవాజ్,ఫక్రుద్దీన్,సాదిక్,జబీవుల్లా,అబ్దుల్లా,యాసిన్,జబీవుల్లా,ఎస్. ఫయాజ్,సత్తార్ మరియు ఇతర మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం


విద్యుత్ శాఖ ఏఈ ముజిమిల్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖ ఏఈ ముజిమిల్ మాట్లాడుతూ 33/11కెవి బడికాయలపల్లి,నాయనబావి,సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేస్తున్న కారణంగా బి.కొత్తకోట టౌన్ మరియు మండల పరిధిలోని పలు గ్రామాల్లో నేడు అనగా (శనివారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ మండలంలో రైతులు,ప్రజలకు నాణ్యమైనవిద్యుత్అందించడమేలక్ష్యమన్నారు. సబ్ స్టేషన్లలో మరమ్మతుల రీత్యా మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.ప్రజలు ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని,1 గంటల తర్వాత యధావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు.

## సదుం మండల ఎన్నికల అబ్జర్వర్‌లుగా ఏఎంసీ చైర్మన్ రామమూర్తి, డైరెక్టర్ కిషోర్

**కేవి పల్లి మేజర్ న్యూస్ :** పీలేరు మండలానికి చెందిన ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి ఏ.ఎం.సి డైరెక్టర్ గోళ్ల కిషోర్ నాయుడు ని హైకమాండ్ వీరిని సదుం మండలం ఎన్నికల అబ్జర్వర్‌లు గానియమించారు.పార్టీ ఆదేశానుసారం సదుం మండలంలోని చెరుకువారిపల్లి,తిమ్మనాయన పల్లి, జోగివారిపల్లి గ్రామాలలో శుక్రవారం ఉదయంపర్యటించి స్థానిక నాయకులతో చర్చించి వారి సాధక బాధకాలు తెలుసుకొని.వారిలో ఐకమత్యం నెలకొల్పి మనోధైర్యాన్నినింపిపార్టీ మీకు అన్నివేళలా అండగా ఉంటుందని గ్రామంలోని అందరినీ కలుపుకొని పార్టీని బలోపేతం చేయాలని వారికి నమ్మకం కల్పించి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని గ్రామస్తులకు భరోసా కల్పించారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారికి సరైన సమయంలో వారిని గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రాయలసీమకు ఫిషరీస్ ఆప్కాబ్ చైర్మన్ పదవి కేటాయింపు శుభపరిణామం

▪ ఆప్కాబ్ చైర్మనుగా కర్నూలు జిల్లా వాసి బివిఎస్ నవీన్ కుమార్ ▪ అన్నమయ్య జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్షుడు మడితం రమణ హర్షం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు అన్నమయ్య జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్షుడు మడితం రమణ ధన్యవాదాలు తెలిపారు.మొదటిసారి రాయలసీమకు ఫిషరీస్ ఆప్కాబ్ చైర్మన్ పదవిని ఇవ్వడం,ఆప్కాబ్ చైర్మనుగా కర్నూలు జిల్లాకు చెందిన బివిఎస్ నవీన్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం స్థానిక ది మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమణ బెస్త మాట్లాడుతూ తొలిసారి ఫిషరీస్ ఆప్కాబ్ చైర్మన్ రాయలసీమకు చెందిన బివిఎస్ నవీన్ కుమారును నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13 జిల్లాల డివిఎఫ్ ఒసి చైర్మన్లకు కూడా ధన్యవాదాలు తెలిపారు.రాయలసీమకు ఆప్కాబ్ రావడం వల్ల సొసైటీలకు చాలా మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.మత్స్యకారులకు ఫిషరీస్ ఆప్కాబ్ గుండెకాయ లాంటిదని, మత్స్యకారులకు పనిముట్లు,నిధులు రావాలన్న సొసైటీలు బలోపేతం కావాలని ఇందుకు ఫిషరీస్ కార్యాలయం నుండే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని,కావున ఆప్కాబ్ చైర్మన్ రాయలసీమ వ్యక్తి కావడంతో న్యాయం జరుగుతుందని సంతోషాన్ని వ్యక్తంచేశారు.మత్స్యశాఖ మంత్రి అచ్చం నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా సొసైటీలు ప్రతి మండలానికి ఓసొసైటీ ఏర్పాటైయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సొసైటీలో మత్స్యకార బెస్తలు మాత్రమే చేర్పించుకోవాలని,ఇరిగేషన్ పరిధిలో ఉండేప్రతి కుంట,చెరువు ద్వారా బెస్తలకు సొసైటీలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి సొసైటీకి వలలు,ఐస్‌బాక్సులు,మోపెడ్స్,టూ వీలర్స్, ఫోర్‌వీలర్ వెహికల్స్,సబ్సిడీలనుసమకూ ర్చాలని కోరారు. నూతనంగా మదనపల్లి జిల్లాగా ఏర్పడింది ,ఇందులో వృత్తిపరంగా జీవనోపాధి కోసం స్టాల్స్, ఫిష్ మార్కెట్ కు స్థలం,కేటాయిం చాల న్నారు. మదనపల్లి కొత్త జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో ఇక్కడే ఫిసిరీస్ ఆఫీస్ కార్యాలయం డి.డి,ఏడి, రావడంవల్లసౌలభ్యంగాఉంటుం దన్నారు. దీని వలన మత్స్యకారుల బతుకులు బాగుపడతా యని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎం.సురేంద్ర బాబు,రాయలసీమ బెస్త సంక్షేమ సంఘంవ్యవస్థాపకులు కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి బి.వెంకటేష్,హరినాథ్, సురేంద్ర, శ్రీని వాసులు, శేఖర్ ,ఎం.రమణప్ప, ఆదర్శ్, ఆనంద్, రమణ, మహేష్,మంజు, శంకర,శ్రీనివాసులు పాల్గొన్నారు.




## ఈ నెల 14న మదనపల్లిలో మాజీ ప్రధాని వాజపేయి విగ్రహావిష్కరణ

– సుపరిపాలన యాత్ర పోస్టర్లను ఆవిష్కరించిన కూటమి నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** భారతరత్న,మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి శతజయంతిని పురస్కరించుకొని,బీజేపీ అధిష్ఠానం రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా ఈ నెల 14వ తేదీన మదనపల్లి పట్టణం,అన్నమయ్య కూడలి వద్ద వాజ్‌పేయి విగ్రహావిష్కరణను అత్యంత వైభవంగా నిర్వహించబోతోంది.ఈ నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని టిడిపి రాజంపేట పార్లమెంటరీ కార్యాలయంలో అటల్ – మోడీ జీ సుపరిపాలన గోడపత్రికలను కూటమి నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని,భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి పాలనలో ప్రతిపాదించిన సుపరిపాలన,జాతీయ ఐక్యత,సమగ్ర అభివృద్ధి,దేశ ప్రగతి వంటి మార్గదర్శకాలు భారత దేశాన్ని ముందుకు నడిపించిన శక్తిగా నిలిచాయన్నారు. దేశం వెనుకబాటుగా ఉండకూడదనే ఆయన సంకల్పం, ద్వేషరహిత భారత నిర్మాణం పట్ల ఆయన నిబద్ధత నేటికీ దేశానికి ఆదర్శప్రాయంగా నిలుస్తోందని కొనియాడారు.అదేవిధంగా ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు,రాష్ట్ర మంత్రులు, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఇతర ఎమ్మెల్యేలు హాజరవుతున్నారన్నారు.కావున విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్దఎత్తున కూటమి నాయకులు,కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవరింటి శ్రీనివాసులు,వాల్మీకి/బోయ కార్పొరేషన్ డైరెక్టర్ మండ్యం ప్రభాకర్,కుమ్మరి/శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భావన బొబ్బి,నాయుని జగదీశ్, మునిరాజ,మిట్టపల్లి రాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఉదయ్ కుమార్

– శుభాకాంక్షలు తెలిపిన చిప్పిలి మల్లికార్జున రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా మదనపల్లె జెడ్పిటీసీ ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్ఠానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో శుక్రవారం వైకాపా ఆర్టిజ మదనపల్లి రూరల్ మండల అధ్యక్షులు,మాజీ సైనికుడు చిప్పిలిమల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీకి నిస్వార్థమైన సేవలు అందించిన ఉదయ్ కుమారుకి తగిన ప్రాధాన్యత లభించిందన్నారు. ఆయనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం శుభ పరిణామమన్నారు.నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,పార్టీ నాయకులు,కార్యకర్తల తరఫున శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామన్నారు.ఉదయ్ కుమార్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.అదేవిధంగా జడ్పిటీసిగా మండల ప్రజలకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు.ఆయన సమర్థతను గుర్తించి మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నియమించారన్నారు.ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. నిస్సార్ అహ్మద్ సారధ్యంలో ఉదయ్ కుమార్ లాంటి నాయకుల సహకారంతో నియోజకవర్గంలో వైసిపి బలమైన శక్తిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఉదయ్ కుమారుని రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మాజీ మంత్రిపెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి,నిస్సార్ అహమ్మదులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ చేసి పేద ప్రజలకు అన్యాయం చేయడమే చంద్రబాబు లక్ష్యం

నారపరెడ్డి రాజారెడ్డి విమర్శ



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** చంద్రబాబు సర్కార్ అవినీతికి ప్రభుత్వ నూతన వైద్య కళాశాలల ప్రయివేటీకరణ పరాకాష్ట అని, దాని ద్వారా పేద ప్రజలకు అన్యాయం చేయడమే చంద్రబాబు ధ్యేయంగా ఉందని వై ఎస్ ఆర్ టీ యూ సి జోనల్ ఇంచార్జి నారపరెడ్డి రాజారెడ్డి విమర్శించారు. శుక్రవారం ఉదయం పీలేరులో జరిగినఈ విలేకరుల సమావేశంలో నారపరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ సంపద సృష్టిస్తానని హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ప్రజల ఆస్తులను పప్పు బెల్లాల అమ్మేసే కుంభకోణానికి పాల్పడుతూ సొంత ఆస్తులు పెంచుకుంటున్నారంటు మండి పడ్డారు. 2019 నాటికే మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఏర్పాటు చేయని చంద్రబాబు, ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన కొత్త మెడికల్ కాలేజీలను ఏకంగా అమ్మేస్తున్నారని, వైద్య, ఆరోగ్య రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. కొత్త మెడికల్ కాలేజీలుఏర్పాటు,ఆలోచన, ఆచరణ భూముల సేకరణ, నిధులు సమీకరణ అన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి చేశారని, దీనిని చంద్రబాబు ఎందుకు కొనసాగించలేరని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా దిగిపోయి నాటికి 3000కోట్లకుపైగాఖర్చుపెట్టారని, మిగిలిన 5000 కోట్లు చంద్రబాబు నాయుడు ఖర్చు పెట్టలేరా అని ప్రశ్నించారు.మెడికల్‌కాలేజీలు ప్రయివేటు నియంత్రణ వల్ల వైద్య చికిత్సలు ఖరీదై తాయని, ప్రయివేట్ వ్యక్తులు తమ పెట్టుబడిని రాబట్టుకోవడానికి రోగులపై అధిక భారాన్ని మోపుతారని,వారి దోపిడీ పెరుగు తుందని అన్నారు. ఆరోగ్య విపత్తుల సమయంలో సామాజిక బాధ్యత నుండి తప్పించు కుంటారని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రజా నిధులతో నిర్మించిన భవనాలు, ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ అధీనంలోనే కొన సాగాలని, ప్రతి జిల్లాలోనాణ్యమైన వైద్యవిద్య,వైద్య సేవలు అందించాలనేఉద్దేశంభంగం కలగకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ఎల్లప్ప, జిల్లా నాయకులు కాలనీ చిన్న, నియోజకవర్గ ఇంచార్జి మూర్తి, నాయకులు సదాశివ, యువత నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డిలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# కడపలోనే సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కొనసాగించాలి

### భాకరాపేటలో మూడవ రోజు రిలే మూడవనిరాహార దీక్షలు



**సిద్ధవటం,మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో శుక్రవారంఉదయం మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు మొదలయ్యాయి రాయచోటి మాకొద్దు కడప మాకు ముద్దు అంటూ రిలే నిరాహార దీక్ష వేదిక వద్ద నినాదాలు చేశారు. మూడవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు కాడే శ్రీనివాసులు నాయుడు, కాడే చెంచయ్య నాయుడు,ప్రతాప్‌నాయుడు, నాగం నరసింహారెడ్డి, ఏకుల రాజేశ్వర్ రెడ్డి,సామర్ల సిద్ధయ్య, బాలినేని సుబ్బరాయుడు, గంజి సుబ్బరాయుడు, కాడే రెడ్డయ్య నాయుడు, ఓబులేష్ నాయుడు, ఈశ్వరయ్య నాయుడు ఎల్లారెడ్డి, మూడవ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వ్యక్తులు వారు మాట్లాడుతూ ఒకప్పుడు సిద్ధవటం మండలం జిల్లా కేంద్రంగాఉన్నదనిసిద్ధవటంలోఉన్నజిల్లా కేంద్రాన్ని కడపకు తరలించడం జరిగింది అప్పటినుండి సిద్ధవటంమండలానికికడపకుఅవినాభావ సంబంధాలు ఉండేవి ఇప్పటివరకు సిద్ధవటం మండలం కడప జిల్లాలోనే ఉండేది ఇటీవల సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడానికి గత నెలలో గెజిట్ నోటిఫికేషన్ రావడంతో మా మండలం నుండి అన్నమయ్య జిల్లా రాయచోటికి వెళ్లాలంటే మాకు దాదాపు 100 కిలోమీటర్లు ఉంటుందని కావున రాయచోటికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడతామని మా సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోని కొనసాగించాలని వారు తెలిపారు అలాగే ఆంధ్ర భద్రాచలం గా పిలవబడే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి కళ్యాణం ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా జరుగుతాయిని ఎప్పటినుండో ఈ రెండు మండలాలు కడప జిల్లాలో ఉండేటివి అని వారు తెలిపారు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, వారు మాట్లాడుతూ సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలని వారు తెలిపారు సిద్ధవటం మండలం





తెలుగుదేశం పార్టీ ఎక్స్ అధ్యక్షులు శనివరపు మోహన్‌రెడ్డి, మాట్లాడుతూ సిద్ధవటం మండలానికి ఎంతో చరిత్ర కలిగిన మండలమని సిద్ధవటం కోట ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రాలు సిద్ధవటం లో ఉన్నావని అలాగే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం ఎంతో పవిత్రత కలిగిన దేవస్థానం ఒంటిమిట్ట మండలంలో ఉందనిఈరెండు మండలాలను గతంలో మాదిరిగా కడపరెవిన్యూడివిజన్లోఉంచాలనివారు తెలియజేశారు భాకరాపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో కొత్తమద్ది వెంకట సుబ్బయ్య (కేవీ) ఎక్స్ ఎంఈఓ పాలెం నారాయణ, ఆర్ఎంపీ డాక్టర్,నాగం మురళీమోహన్ రెడ్డి, అయ్యప్ప గురు స్వామి, పుత్త ఎల్లయ్య, ఒంటిమిట్ట మండల రాధ, సుధాకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రామ్మూర్తి రెడ్డి, వెంకట్రామయ్య, మండల స్థానిక నాయకులు, వందలాది మంది పాల్గొన్నారు.

# జాతీయ ఆహార నూనె గింజల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**వీరబల్లి, మేజర్ న్యూస్ :** జాతీయ ఆహార నూనె గింజల పథకాన్ని వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ అధికారి స్వాతి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రైతు సేవా కేంద్రంలో వేరుశనగ విత్తనాలను టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, వ్యవసాయ శాఖ అధికారి స్వాతి లు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఆహార నూనె గింజల పథకము క్రింద వచ్చిన వేరుశనగ విత్తనాలను నీటి వసతి కలిగిన రైతులు సద్వినియం చేసుకోవాలని కోరారు. వేరుశనగ పంటలో తీసుకోవలసిన మెలకువలు గురించి వివరించారు. మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజుమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశంలో తినదగిన నూనె గింజల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిందన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు అనంతరాజు మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సేకరించడానికి సూక్ష్మ నీటిపారుదల మరియు ఖచ్చితమైన వ్యవసాయం వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలనుఅవలంబించడానికి భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం రైతులకు అందిస్తుందన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, బిజెపి మండల అధ్యక్షుడు అనంతరాజు పాల్గొని, భూసార పరీక్ష ఆరోగ్య కార్డులను జింక్ సల్ఫేట్ 10 కేజీల ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి స్వాతి మాట్లాడుతూ సాగుదారుడుకి భూసార పరీక్షలు కీలకం అన్నారు. భూమిలో ఏ ఏ పోషకాలు ఎంత మేరా ఉన్నాయో తెలుసుకుంటే మోతాదుకు తగిన విధంగా ఎరువులను వినియోగించుకోవచ్చు అన్నారు. ప్రతి రైతు భూసార పరీక్ష చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి స్వాతి, మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, సీనియర్ నాయకులు సురేంద్ర రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు అనంతరాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేంద్ర గౌడ్, జనసేన మండల నాయకుడు గుగ్గిళ్ళ వెంకటేష్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జి చలపతి, భాస్కర్, బీసీ నాయకుడు తుమ్మల రమేష్,, సొసైటీ బోర్డు డైరెక్టర్స్, రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఇండస్ట్రీ విజిట్

### – మిట్స్ యూనివర్సిటీ ల్యాబొరేటరీ,పరిశోధన విభాగం సందర్శన



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీని పులివెందుల,లయోలా పోలిటెక్నిక్ కళాశాల మరియు పిళ్లారిపట్టు ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ విజిట్ లో భాగంగా శుక్రవారం సందర్శించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్యటనలో విద్యార్థులు యూనివర్శిటీలోని అత్యాధునిక ల్యాబొరేటరీలు, పరిశోధనా విభాగాలు మరియు సాంకేతిక వసతులను సందర్శించడం ద్వారా వారు పరిశ్రమలో జరుగుతున్న నూతన మార్పులు,రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ పద్ధతులు మరియు ప్రాక్టికల్ ఇంజనీరింగ్ నైపుణ్యాల గురించి లోతైన అవగాహన పొందారని తెలిపారు. ఇలాంటి సందర్శన ద్వారా ఉన్నత విద్య అయిన బీటెక్ మరియు ఎంటెక్ కోర్సులు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభిస్తుందని,కాలేజీ క్యాంపస్ వాతావరణం,విద్యార్థి జీవితం మరియు కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసి ఉన్నత విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని లయోలా పాలిటెక్నిక్ సీనియర్ లెక్చరర్ అరుణా రెడ్డి తెలిపారు. పరిశ్రమ – అకాడమీ సంబంధాలు, ప్లేస్‌మెంట్లు,ఇంటర్న్‌షిప్ అవకాశాల గురించి తెలుసుకోవడం ద్వారా కెరీర్ ప్లానింగ్ మరింత బలపడుతుంది. అదేవిధంగా ప్రాజెక్టులు, ప్రెజెంటేషన్లు వంటి కార్యక్రమాలను చూసి కమ్యూనికేషన్,టీమ్‌వర్క్ వంటి వ్యక్తిగత నైపుణ్యాలపై అవగాహన పెరుగుతుంది. ఈ పర్యటనలో యూనివర్సిటీ అధ్యాపకులు సాంకేతిక నిపుణులు విద్యార్థులకు అనేక ఉపయోగకరమైన వివరాలను తెలియజేశారు. ఈ యాత్ర విద్యార్థుల పరిశ్రమ అవగాహనను పెంచి,వారిఇంజనీరింగ్‌రంగంలో భవిష్యత్తు అభివృద్ధికిదోహదపడుతుందని ప్రభుత్వ పోలిటెక్నిక్‌కళాశాలఅధ్యాపకులుతెలిపారు. కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ రాజశేఖరన్, డాక్టర్ పవన్ కుమార్,డాక్టర్ భాస్కరన్,డాక్టర్ పద్మ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్-అడ్మిషన్స్ డాక్టర్ వి.మారుతీ ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.



# శరవేగంగా ప్రారంభమైన మన్నూరు స్మశాన వాటిక సుందరీకరణ

### చమర్తికి కృతజ్ఞతలు తెలిపిన మన్నూరు గ్రామస్తులు



**రాజంపేట ,మేజర్‌న్యూస్** : రాజంపేట పట్టణ మన్నూరు శివారులోని స్థానికహిందూస్మశానవాటిక సర్వాంగసుందరంగా తయారవుతుంది. గతంలో మన్నూరు స్మశాన వాటిక కంప చెట్లు, పిచ్చి మొక్కలు,గాజు పెంకులు,తదితర వాటితో అధ్వానంగా ఉండేదని ఇటీవల ప్రజా దర్బార్లో నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దృష్టికి తీసుకురాగా తక్షణమే మున్సిపల్ కమిషనర్ కి సుందరీకరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మన్నూరు ప్రజలు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్మశాన వాటిక సమస్య పరిష్కరించినందుకుచమర్తి జగన్ మోహన్ రాజు కి ధన్యవాదాలు తెలియజేశారు.

# నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలిస్తున్న వైసీపీ నేతలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలం అనంత రాజుపేట రామయ్యపాలెం నూతనంగా నిర్మిస్తున్న సందర్భంగా బ్రిడ్జిని సందర్శించారు. ఈ నిర్మాణం కోసం పార్లమెంట్ సభ్యులు పెద్ది వెంకట మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారాలతో జిల్లా పరిషత్ నిధుల నుంచి సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు పందేటి జనార్దన్ రాజు, అనంత రాజు పేట బండారు మల్లికార్జున, వార్డు మెంబర్ మాధవ, జెడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ, గిరిజన నాయకులు పాలింకోట చంద్రయ్య తో పాటు స్థానికులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హలో వీఆర్ఏ...ఛలో సిసిఎల్ఏకి తరలిరండి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఏపీ వీఆర్ఏ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ డిసెంబర్ 16న తలపెట్టిన హలో వీఆర్ఏ,ఛలో సిసిఎల్ఏకి తరలిరావాలని యాక్షన్ కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయడం,నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని,అర్హులకు 70 శాతం ప్రమోషన్స్ ఇవ్వాలని, కారుణ్య నియమాలకు చేపట్టాలని హలో వీఆర్ఏ – ఛలో సిసిఎల్ ఆఫీస్ కార్యక్రమానికి వీఆర్ఏలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అదేరోజు సీసీఎల్ఎల్ ఆఫీస్ మంగళగిరిలో మహాధర్నా కార్యక్రమంలో న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బి.కొత్తకోట వీఆర్ఏలు ఎమ్మార్వోకి తమ డిమాండ్ల నెరవేర్చాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# కోటపాడు చెరువులో 11.40 లక్షల చేప పిల్లల విడిచివేత



## రాజంపేట టిడిపి ఇన్‌చార్జ్ జగన్మోహన్ రాజు చొరవతో కార్యక్రమం

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కోటపాడు సమీపంలో సోమశిల వెనుక జలాలలో శుక్రవారం రాష్ట్ర మత్స్యపాలన అభివృద్ధి కార్యక్రమం భాగంగా 12 లక్షల చేప పిల్లలను ఘనంగావిడిచివేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపల ఉత్పత్తి పెంపు, గ్రామీణ మత్స్యకారుల ఆదాయ వృద్ధి లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, అలాగే రాజంపేట తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ జగన్మోహన్ రాజు చొరవతో నిర్వహించడం జరిగింది. అధికారుల సమక్షంలో చేపట్టిన చేప పిల్లల విడుదల : చేప పిల్లల విడిచివేత కార్యక్రమానికి కడప డిడి నాగయ్య,అన్నమయ్య డీఎఫ్‌ఓసుస్మిత, ఏ. కిరణ్ కుమార్, ఆర్. బాలరాజు, విఎఫ్‌ఏలు నూరి మస్తానమ్మ, ప్రసన్న క్రాంతి, సి. బాలకుమారరెడ్డి పాల్గొన్నారు. ఫీల్డ్ సిబ్బందిగా నిత్యపూజ, రమణ, కులయప్పతదితరులు హాజరయ్యారు. కార్యక్రమం మొత్తం ప్రభుత్వ మత్స్యపాలన శాఖ పర్యవేక్షణలో సజావుగా కొనసాగింది. మొత్తం 11.40 లక్షలు (80–100 సైజ్) చేప పిల్లలు ఉచితంగా వదలడం జరిగింది. ఇందులో కట్ల 0.30 లక్షలు, రోహు 3.90 లక్షలు మరియు మృగాల 7.20 లక్షలు ఇవి ప్రభుత్వ ఫిష్ సీడ్ ఫార్మ్, కడప క్షేత్రం లో పెంచడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. మత్స్యకార కుటుంబాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. చేప పిల్లల విడిచివేతతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చెరువుల ఉత్పత్తి శక్తి





మరింత బలపడుతుందని తెలిపారు. ఎంపీడీవో సుజాతమ్మ, సిఐ నరసింహరాజు, ఫారెస్ట్ అధికారుల సమన్వయం : కార్యక్రమం విజయవంతంగా సాగేందుకుఎంపీడీవో సుజాతమ్మ, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహరాజు, ఫారెస్ట్ శాఖ అధికారులు కీలక పాత్రపోషించారు. భద్రతాఏర్పాట్లు, ప్రజా నిర్వహణ సజావుగా ఉండేలా సమన్వయం జరిపారు. స్థానిక ప్రజలు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. గ్రామీణ మత్స్యకారులకు కొత్త ఆశలు – ఆర్థిక వ్యవస్థకు ఊతం :చేపపిల్లలవిడిచివేతతో గ్రామీణ మత్స్యకారుల ఆదాయం పెరగడం, చేపల ఉత్పత్తిలో పెరుగుదల, చెరువులో జీవవైవిధ్యం పునరుద్ధరణ, స్థానిక ఉపాధి అవకాశాలు పెరగడం వంటి ప్రయోజనాలు కలుగనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర గిరిజన సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి


## – టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్ వెల్లడి



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బుక్కే మనోహర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుక్కే మనోహర్ నాయక్ గిరిజనుల సమస్యల మీద మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్నినియోజక వర్గా ల్లో అరకు కాఫీ మరియు జిసిసి ప్రోడక్టులను అన్ని నియోజకవర్గాల్లో షాపులు ఏర్పాటు చేయాలని, గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని చెప్పారు. మరియు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమ వసతి గృహాలు ,బాలురు,బాలికల నూతన భవనాలు నిర్మించాలని, బాల,బాలికల వసతి గృహాలలో ఎన్నో ఇబ్బం దులు పడు తున్నారని తెలియచెప్పడం జరిగిం దన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న గిరిజన ప్రజలను నిరుద్యోగ గిరిజనల యువతను గిరి జనుల కోసం ప్రత్యేకమైన నూతన ఫ్యాక్టరీలను నిర్మించాలని దానివల్ల ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలియజేశామన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారన్నారు.

# పేరు గొప్ప ప్రాజెక్టు అభివృద్ధి దిబ్బ..

## పెద్దేరుకు వేధిస్తున్న నిధుల కొరత – పెద్దేరును పట్టించుకోని పర్యాటకశాఖ



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లెకు సమీపంలోనే పెద్దేరు ప్రాజెక్టు అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టు.. ఈ ప్రాజెక్టు ఆయకట్టులో సుమారు 5 వేల ఎకరాల సాగు తో తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాల్లోని సుమారు పదివేల మంది రైతులు, కూలీలకు జీవగర్ర గా నిలిచింది. ప్రాజెక్టు నిండితే ప్రాజెక్టుతో పాటు పార్కులు సందర్శనకు ప్రతిరోజు వందలాదిమంది పర్యాటకులతో కళకళ లాడు తుంది. అయితే ప్రాజెక్టు కు వెళ్లడానికి తంబళ్లపల్లె–పెద్దమండెం ప్రధాన రహదారి నుండి రోడ్డు పూర్తిగా గుంతలమయమైంది. ప్రాజెక్టు వద్ద గతంలో నిర్మించిన గెస్ట్ హౌస్, పంప్ హౌస్, క్వార్టర్స్ శిధిలావస్థకు చేరుకున్నాయి. పర్యాటకులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో నేటి ప్రాజెక్టు, పార్కు, రోడ్డు మరమ్మతులకు పాలకవర్గం నిధులు లేక చేతులెత్తేస్తున్నారు. ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ద్వారా రైతులకు సాగునీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద సౌకర్యాల లేమితో సందర్శకులు నిరాశ, నిస్పృహ ప్రదర్శిస్తున్నారు. పెద్దేరు ప్రాజెక్టుతో పాటు పార్కులు సుందరీకరణ, పిల్ల కాలవల మరమ్మతులు, తాగునీరు, రోడ్డు మరమ్మతులు,మౌలిక వసతులు, బోటింగ్ సిస్టం, గెస్ట్ హౌస్ నిర్మాణాలు, రెయిన్ గేజ్ ఏర్పాటు, నిరంతర విద్యుత్తు ఏర్పాటు చేస్తే ప్రతిరోజు పర్యాటకుల సందర్శనతో పాటు ఆదాయం పెరిగే ఆస్కారం ఉంది. దీంతోపాటు ప్రాజెక్టు పరిధిలో చేప పిల్లల పెంపకం ప్రాజెక్టు ఏర్పాటుతో స్థానిక ప్రజలకు జీవనోపాధి ఏర్పడుతుంది. పెద్దేరు






ప్రాజెక్టు కు పూర్తిస్థాయిలో ఈ సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన దృష్టి సాధించాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులు, పర్యాటక శాఖ అధికారులు, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల అధికారులు స్పందించి ఎంతో ఉన్నత ఆశయంతో నిర్మించిన పెద్దేరు ప్రాజెక్ట్ కు పూర్వవైభవం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని ప్రాజెక్టు ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్, కమిటీ సభ్యులు, ఆయకట్టు రైతులు, కూలీలు, రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.

పదవి తప్ప రూ10 లేదు ప్రాజెక్టు అభివృద్ధి ఎలా! ప్రాజెక్ట్ ఆయకట్టు చైర్మన్ కొటాల శివకుమార్. పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ గిరి తప్ప ?10 లేదు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రాజెక్టులో అన్ని సమస్యలే. ప్రాజెక్టులో రోడ్లు, పార్కులు, పర్యాటకులకు మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలి.

# జేఏసీ రిలే దీక్షలకు చమర్తి మద్దతు



**రాజంపేట,మేజర్‌న్యూస్** : మూడవ రోజు రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ జిల్లా సమితి జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ చేపడుతున్న రిలే నిరాహారదీక్షలకు తన సంపూర్ణ మద్దతును తెలియజేసి అనంతరం నిమ్మరసం ఇచ్చి రీలే దీక్షలను తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు , నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిజగన్‌మోహన్‌రాజు విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూన్యాయమైనకోర్కెనుసాధించుకునేందుకు జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు.



# శాంతియుతంగా కార్యక్రమాలు జరగాలి

- అందరూ కలిసిమెలిసి ఉంటేనే కలదు సుఖం
- రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** శాంతియుత సమావేశం ద్వారా అందరితో మాట్లాడడంతో అందరూ కలిసి ఉండడంలో ఉన్న ఆనందాన్ని మనం పొందే విధానం బట్టి మనం నడిచే నడవడికను బట్టి ఉంటుంది కానీ ఎటువంటి వ్యతిరే క చర్యలకు పాల్పడడం ద్వారా శాంతిని కోల్పోతామని. రైల్వే కోడూర్ రూరల్ సీఐ శ్రీనివాసులు, చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. శుక్రవారం, చిట్వేలి పోలీస్స్టేషన్లో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. చిట్వేలి మండల పరిధిలోని కేఎస్ అగ్రహారం, ఈశ్వరి దేవి, మఠం సంబంధిత భక్తులు ఊరేగింపుగా వస్తున్న సందర్భంగా శాంతి కమిటీ సమావేశాన్ని పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఉండడం ద్వారా ఆయా గ్రామాలు కూడా శాంతి వాతావరణాన్ని నెలకొల్పుతుందన్నారు. చిట్వేలి మండలంలో అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండడం చూస్తే సమావేశంలో అందరితో మాట్లాడడం జరిగిందన్నారు. శాంతి కమిటీ సమావేశం ద్వారా సంబంధిత వారితో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆయా గ్రామాల పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రతి పల్లె పచ్చదనాన్ని కోరుకుంటుందన్నారు. పచ్చదనంతో పాటు ప్రశాంతత కూడాఆగ్రామానికిఅవసరమన్నారు. ఎవరికిసంబంధించిన వారు దైవకార్యాలు నిర్వహించేటప్పుడు ఎలాంటివి కానీ సృష్టించే విధంగా మనిషి ఆలోచన ఉండకూడదు అని శాంతి కమిటీ సమావేశంలో వారు చెప్పారు. అన్ని మతాలవారులను గౌరవించడం మన సంస్కారం అన్నారు. మనం నడిచే నడవడిక మన పిల్లలకు కూడా సంకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందువులు, ముస్లింలు, పలు మతాల పెద్దలు స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

